RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 47  శనివారం, మే 31, 2025,  పేజీలు - 8  వెల : 3/-




## కాళేశ్వరంపై
# మరోమారు కుట్రలు



- ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

/హైదరాబాద్,మే 30: కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామిర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి.

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు
# గట్టిగా బుద్ధి చెప్పాం

- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన



శ్రీనగర్,మే 30: పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత సరిహద్దు భద్రతా దళాలపై దళాల సామర్థ్యం అభినంద నీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భార త

వివరాలు 2లో



## తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

/హైదరాబాద్,మే 30: రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది.

## రాజకీయ కక్షతోనే
# కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్



/గజ్వేల్,మే 30: కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోప ణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచార ణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పట వరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ

వివరాలు 2లో

## సైన్యం సాహసాన్ని
# తక్కువ చేస్తారా..?

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,మే 30: భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమ ంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండి పడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో

వివరాలు 2లో


## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల
# కోట్ల పెట్టుబడులు

- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం




/హైదరాబాద్,మే 30: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను

వివరాలు 2లో



వివరాలు 2లో

## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

- పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం



వివరాలు 2లో

## ఆ దయ్యాలు ఎవరో
# కవితే చెప్పాలి

- ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



/హైదరాబాద్,మే 30: బీఆర్ఎస్ ఎమ్మె ల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత

వివరాలు 2లో

# టైరు పేలి బస్సు దగ్ధం

**సూర్యాపేట,మే 30:** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు-ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

**- సుప్రీం ఆదేశాలు జారీ**

**న్యూఢిల్లీ,మే 30:**నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విష యంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్ఈబీ వినిపించిన వాదన ను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

**/హైదరాబాద్,మే 30:**ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷-లఫైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షిం చారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపిం చిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

**- 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత**

**/హైదరాబాద్,మే 30:** హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**/హైదరాబాద్,మే 30:**ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్ మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ము కున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసా గుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినం గా జవాబిస్తామని హెచ్చరించారు.ఇటీవల చేపట్టి న సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వా త తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంత కాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రా లు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించ కుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన పక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు-సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని


# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెబుతున్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోడీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

**● పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ**



**/పాట్నా,మే 30:** ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు.

## ఎస్వీ మ్యూజియంలో టీటీడీ చైర్మన్ తనిఖీలు




**తిరుమల,30 మే(వాస్తవ ఆంధ్ర)** తిరుమలలో ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ పనులను టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మి తో కూడి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా టీసీఎస్ సంస్థ సీఎస్ఆర్ కింద రూపొందిస్తున్న గ్యాలరీలను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.తిరుమల క్షేత్ర చరిత్ర, వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా, భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆరోగ్య శాఖ మరియు ఇంచార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ శ్రీ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ శ్రీ మధుసూదన్, ఏవిఎస్వో శ్రీ విశ్వనాధ్, మ్యూజియం క్యూరేటర్ శ్రీ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మఇల్లుఒక్కటేనా బొంతపల్లిలోఅధికారులబహిష్కరణ

**వాస్తవ తెలంగాణ దినపత్రిక /మే 31** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో గల బొంతపల్లి వార్డు కార్యాలయం పరిదిలో ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ చేయటానికి వచ్చిన అధికారులను మేజర్ గ్రామ పంచాయతి బొంతపల్లిలో 6000 ఓట్లు ఉండగా 10 వేల మంది జనాభా కలిగిన ఊరికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడత కేవలం ఒక్కటి మాత్రమే మంజూరు చేయడాన్ని వ్యతి రేకిస్తూ గ్రామస్తులు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇల్లు భూమి పూజ కోసం గ్రామానికి వచ్చిన అధికారులను గ్రామస్తులు గ్రామం నుండి బహిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్ మరియు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు మాట్లాడుతూ గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో గల గ్రామాల కన్నా అతితక్కువ రావడం చాలా బాధాకరం బొంతపల్లి మేజర్ గ్రామ పంచాయతీగా ఉండి, అనేక నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, కేవలం ఒక్క ఇళ్ళు మంజూరు కావడం అంటే మా గ్రామాన్ని అవమానిస్తున్నారని మాకు అన్యాయం చేస్తు న్నారని కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇంత పెద్ద గ్రామానికి ఒక్క ఇల్లు ఎలా సరిపోతుంది అని నిలదీశారు ఇతర అర్హుల గురించి ఎవరు పట్టించుకుంటారు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు భూమి పూజ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని వెళ్లిపోయారు. గ్రామస్తుల సమస్యపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఇందిరమ్మ కమిటీల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ఇందిరమ్మ కమిటీ ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగడం పట్ల స్థానికులు మండిపడ్డారు. "ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తే, వాళ్ల అభిప్రాయం లేకుండానే ఎలా




ఎంపిక చేస్తారు?" అని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. కమిటీని పక్కనపెట్టి, ఒకే ఒక్క లబ్ధిదారుడిని ఎంపిక చేయడంపై అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి.అధికారులు గ్రామస్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేక, భూమి పూజ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని వెనుదిరిగారు. గ్రామస్థులు ఈ విషయంలో మండల స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, లబ్ధిదారుల ఎంపికను తిరిగి సమీక్షించాలని డిమాండ్ చేశారు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కళా సాకారమవ్వాలంటే, ప్రభుత్వం నియమించిన కమిటీలను గౌరవించడం, పారదర్శకంగా ప్రవర్తించడం ఎంతో అవసరమని గ్రామస్థులు స్పష్టం చేశారు.మా బొంతపల్లిలో చాలామంది నిరుపేదలు ఉన్నారని పూరి గుడిసెలల్లో పురాతనమైన పెంకుటిల్లలో తమ జీవితాలను కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు వస్తే కట్టుకుంటామని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న నిరుపేదలు అనాథలు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఇందిరమ్మ ఇల్ల కోసం కళ్ళల్లో వత్తులు పెట్టుకుని ఆశగా ఎదురు చూస్తున్నారుఇంత పెద్ద గ్రామంలోఇందిరమ్మ ఇళ్ల మంజూరికి అర్హత కలిగిన వారు ఉన్నప్పటికీ ఒక్కటే మంజూరు చేయడం పట్లతమ ఆవేదన వ్యక్తం చేశారు అన్ని విధాల అర్హత కలిగిన వారు అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదంటూ ఇప్పటికే ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్న బొంతపల్లి గ్రామంలో, పథకాలకు అర్హులైన అనేక మంది అనాథలు, వృద్ధులు, ఒంటరి మహిళలు, పూరి గుడిసెల్లో పురాతన శిథిలావస్థకు చేరిన పెంకుటిల్లలో నివసిస్తున్న నిరుపేదలు ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లకు నోచుకోకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సురభి నాగేందర్ గౌడ్ పాలకవర్గ సభ్యులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ఆలేటి సంజీవరెడ్డి శ్రీచూర్ణం చక్రపాణి ఉప్పునూతల అశోక్ గౌడ్ పొన్నబోయిన లక్ష్మీనారాయణ గారెలు మల్లేష్ మల్లన్న గారి శ్రీనివాస్ ఎల్లకొల్ల నరసింహులు బిక్షపతి రెడ్డి గిద్దె రాజు సురభి వినోద్ గౌడ్ ఉప్పునూతల వినయ ఆటుగళ్ల సుధాకర్ ఎలా కోళ్ల లక్ష్మణ్ బయన్న శ్రీశైలం సత్తారం ప్రభాకర్ తలుపుల శ్రీనివాస్ కూర శంకర్ ఎల్లకొల్ల మనీలా జాంగిర్ బి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో మరణించిన లింగం

### కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అరుణ్




**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మేడ్చల్ పట్టణంలోని మేడ్చల్ మున్సిపాలిటీలో మూడో వార్డులో విద్యుత్ షాక్ తో మరణించిన లింగం కుటుంబాన్ని పరామర్శించిన దుండిగళ్ళ అరుణ్ కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటానని తనకు తోసిన ఈ చిన్న ఆర్థిక సహాయాన్ని 6100 లింగం కుటుంబ సభ్యులకి ఇవ్వడం జరిగింది తనకు తోచిన సహాయాన్ని కుటుంబానికి ఎల్లవేళలా సహకరిస్తానని తన వంతు సహకారం ఎప్పుడు కాలనీ వాసులకి మరి లింగం కుటుంబానికి అందుబాటులో ఉండి నేనుసహయంచేస్తానని అరుణ్చెప్పడంజరిగింది.

## తిరుమలలో భద్రతపై రాష్ట్ర డీజీపీ, టీటీడీ ఈఓ ఉన్నతస్థాయి

### సమీక్ష సమావేశం




**తిరుమల,30 మే(వాస్తవ ఆంధ్ర)** దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతను ఏ విధంగా మరింత బలోపేతం చేయాలన్న అంశం పై ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్రీ హరిష్ కుమార్ గుప్తా, టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామల రావు సమక్షంలో శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నత స్థాయి భద్రత సమావేశం జరిగింది.ఈ సమావేశం ప్రారంభంలో ముందుగా తిరుపతి ఎస్పీ మరియు టీటీడీ ఇన్ ఛార్జ్ సీవీఎస్వో శ్రీ హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హెూంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలని సూచించారు.అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా ఆయన చర్చించారు.అనంతరం టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామల రావు మాట్లాడుతూ, భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతా సమీక్ష నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ శ్రీ సుధాకర్ రెడ్డి, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ శ్రీ మహేష్ చంద్ర లడ్డా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్ డబ్ల్యూ ఎస్పీ శ్రీ ఆరిఫ్ హఫీజ్, డీఎఫ్ఓ శ్రీ వివేక్ ఆనంద్, అలాగే వివిధ భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు.టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ నిఘా మరియు భద్రత అధికారులు, వివిధ విభాగాల టీటీడీ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## చెర్లపల్లి స్మశాన వాటికకు 5.5కోట్లు మంజూరు.

## అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించండి

### ఎంఎల్ఏ బండారి లక్ష్మ రెడ్డి



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కప్రా మండల ఎల్బి నాగర్ జోనల్ కార్యాలయంలో జడ్సి హేమంత్ కేశవ్ పాటిల్ ఐ ఏ ఏస్ నీ ఉప్పల్ ఎంఎల్ఏ బండారి లక్ష్మరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి చర్లపల్లి డివిజన్ స్మశాన వాటిక కి 5 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపారు .అలాగే వర్షాకాలాన్నీ దృష్టిలో ఉంచుకొని చర్లపల్లి డివిజన్ కి నిధులు మంజూరు చేయాలని బండారి లక్ష్మ రెడ్డి కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన జడ్సి త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్వీ మ్యూజియంలో టీటీడీ చైర్మన్ తనిఖీలు



**తిరుమల,30 మే(వాస్తవ ఆంధ్ర)** తిరుమలలో ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ పనులను టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మి తో కూడి శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా టీసీఎస్ సంస్థ కింద రూపొందిస్తున్న గ్యాలరీల ను ఆయన పరిశీలించి సంబంధిత అధికాం ులకు పలు సూచనలు చేశారు.తిరుమల క్షేత్ర చరిత్ర, వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా, భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆరోగ్య శాఖ మరియు ఇంచార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ శ్రీ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ శ్రీ మధుసూదన్, ఏవిఎస్వో శ్రీ విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శ్రీ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాగి కూలి డబ్బుల కోసం హత్య.



### 24 గంటల్లో నిందితున్ని పట్టుకున్న పోలీసులు.వివరాలు వెల్లడించిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మద్యం మత్తులో ఒక కార్మికుడు తోటి కార్మికునీ తో గొడవకి దిగగా తీవ్ర కోపానికి గురయిన వ్యక్తి అతనిని హత్య చేసి పారిపోయిన కేసును పోలీసులు 24 గంటల్లో చేధించి నిందితున్ని రిమాండ్ కి పంపారు.డీఎస్పీ నరేందర్ గౌడ్ తూప్రాన్ లో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పరిధిలోని కల్లకల్ పారిశ్రామిక ప్రాంతంలో కిసాన్ ఇండస్ట్రీస్ లో పనిచేయడానికి కేరళ కి చెందిన నలీన్ కుమార్, రంగారెడి జిల్లాకి చెందిన నరేష్, అంజద్ ముగ్గురు ఫైబర్ కిషన్ వర్క్ కోసం పరిశ్రమకి చేరుకున్నారు కంపెనీ లేబర్ కోటార్స్ లో వారు నివాసం ఉంటున్నారు, కాగా పనికి కూలీ సరిపోదని అంజద్ వచ్చిన రోజు మధ్యాహ్నమే వెళ్ళిపోగా నలీన్ కుమార్ నరేష్ ఇద్దరు సాయంత్రం సమయంలో బయటకు వెళ్లగా నలీన్ కుమార్ మద్యం సేవించాడు అనంతరం రూమ్ కి రాగానే కూలీ డబ్బుల విషయం లో నరేష్ తో నలీన్ కుమార్ తాగి గొడవపడి రెచ్చగొట్టే వాక్యాలు చేయడంతో కిందకు తోయగా తలకు గాయం అయింది అయిన ఊరుకోకుండా బూతులు తిట్టడంతో తీవ్ర కోపానికి గురయిన నరేష్ అతని ఛాతీపై కూర్చుని తల నెలకేసి బాధీ హత్య చేసి రూమ్ కి తాళం వేసి సెక్యూరిటీ గార్డ్ గేటు తీయకపోవడంతో అతనితో గొడవ పడి గేటు పై నుండి దూకి పారిపోయడు. అనంతరం సమాచారం అందుకున్న పోలీసులు తూప్రాన్ సీఐ రంగకృష్ణ మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ 3 టీములుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో శుక్రవారం తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరిగి 24 గంటల్లోనే కేసును చేధించిన సిఐ రంగా కృష్ణను ఎస్ఐ సుభాష్ గౌడ్ ను వారి టీమ్ ను డిఎస్పి నరేందర్ గౌడ్ అభినందించారు.నిందితున్ని రిమాండ్ కు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు.


## చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరిత



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కప్రా. చర్లపల్లి:: రైల్వే ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం నడుస్తున్న బస్సుల వివరాలను సమీక్షించేందుకు గాను ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సూచరిత శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ ను సందర్శించి పరిశీలించారు. అనంతరం రైల్వే అధికారులతో సమీక్ష జరిపి నిత్యం ఎన్ని రైళ్లు నడుస్తున్నాయి, ప్రయాణికులు ఎంత మంది దిగటం, ఎక్కడం జరుగుతుందనే వివరాలను అడిగి తెలుసుకన్నారు. ప్రస్తుతం నడుస్తున్న బస్సుల ట్రిప్పులు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయా లేక ఇంకా ఆవశ్యకత ఉందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి నడుస్తున్న బస్సుల వివరాలను తెలుసుకున్నారు. ప్రయాణికుల అవసరాల మేరకు బస్సులు నడుపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ పవిత్ర, చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత, అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తూప్రాన్ డివిజన్ పరిధి లో

### ముగుస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్



**80 కేంద్రాలకు 64 కొనుగోలు కేంద్రాల మూసివేత...93 కోట్ల రూపాయలు రైతుల ఖాతా లో ఇప్పటికే జమ. ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి.**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ డివిజన్ పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాలలో కోనుగోలు వందశాతం పూర్తి అయి 80 కేంద్రాల కు గాను 64 కేంద్రాలను మూసి వేసినట్లు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి తెలిపారు. కేవలం డివిజన్ పరిధిలోని ఆరు మండలలో కేవలం 16 కేంద్రాలలో మాత్రమే వడ్ల కొనుగోలు ఇంకా జరుగుతుందని, నిరంతర వర్షాల వలన కొనుగోలు ప్రక్రియ గత వారం నుంచి మందగించింది అని, వర్షం లో తడుస్తాయి అనే భయం తో తూకం చేయటానికి రైతులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది బయ పడటం వలన కొనుగోలు ప్రక్రియ మందగించింది అని అన్నారు. వచ్చే మూడు రోజులలో మిగతా 16 కేంద్రాలను కూడా ముసి వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 12,787 రైతుల నుంచి, 4 లక్షల 66 వేల క్వింటాళ్ల వడ్ల కొనుగోలు జరిగిందని తెలిపారు. 92 కోట్ల 35 లక్ష ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేసిందని, డివిజన్ పరిధిలో 87 శాతం రైతుల కు డబ్బులు జమ అయ్యా యని ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి తెలిపారు.

## చంద్రశేఖర్ కూ హర్థిక శుభాకాంక్షలు

## తెలిపినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ ఇటీవల అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పోస్టింగ్ తీసుకున్నా సంధర్భంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నివాసంలో చేంద్రశేఖర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి హార్తిక శుభాకాంక్షలు తెలిపారు.



# రాజన్న గోశాలలో కోడెల మృత్యుఘోష

**వేములవాడ, మే 30 :** దేశంలో ఎక్కడా లేని విధంగా వేములవాడ రాజన్న ఆలయంలో శివుని వాహనం నందిని దేవుడిలా కొలుస్తూ మొక్కులు చెల్లించుకునే ఆనవాయితీ వేములవాడ రాజన్న ఆలయంలో ఉంది. ప్రస్తుతం వేములవాడ రాజన్న ఆలయ అధికారుల నిర్లక్ష్యంతో శివుని వాహనమైన కోడె మృత్యుఘోషతో విలవిలలాడుతోంది. రాజన్నకు భక్తులు సమర్పించిన నిజ కోడేలు తిప్పాపూర్‌లోని గోశాలకు తరలిస్తుండగా ప్రస్తుతం అవి పరిమితికి మించి ఉండడం, పర్యవేక్షణ లోపం వాటికి శాపంగా మారింది. శుక్రవారం గోశాలలో 8 కోడెలు మృతిచెందగా పుట్టుచప్పుడు కాకుండా సిబ్బంది ఖననం చేశారు. నిత్యం పదుల సంఖ్యలో స్వామివారి గోశాలలోని కోడెలు మృత్యువాత పడుతుండగా ఆలయ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. దక్షణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయంలో కోడె మొక్కు అత్యంత పవిత్రమైనదిగా భక్తులు భావిస్తుంటారు. ఏటా స్వామివారికి ఈ కోడె మొక్కుపై రూ. 22 కోట్లకు పైగా



ఆదాయం సమకూరుతుంది. అయితే భక్తులు సమర్పించిన నిజ కోడెలను రైతులకు అందజేసే విధానం ఉండగా పలు అవకతవకలకు పాల్పడంతో గత ఆరుమాసాలుగా పంపిణీని ఆలయ అధికారులు నిలిపివేశారు. ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి వ్యక్తిగతంగా వాటిని సంరక్షిస్తానని అఫిడవిట్ తీసుకొని అప్పగించే విధానం ఉండగా పెద్ద మొత్తంలో ఒకరికి అప్పగించగా వివాదానికి దారితీసింది. అయితే ప్రస్తుతం స్వామివారికి భక్తుల సమర్పిస్తున్న నిజ కోడేలను తిప్పాపూర్ గోశాలలో నిలువ ఉంచుతున్నారు. దాని పరిధిలో సుమారు 600 వరకే ఉండే వసతి సౌకర్యాలు ఉండగా ప్రస్తుతం రాజన్న గోశాలలో 1250 పైగా కోడెలు రావడంతో సరియైన వసతి సౌకర్యం లేక మృత్యువాత పడుతున్నట్లుగా భక్తులు ఆరోపిస్తున్నారు. వందల కోట్ల ఆదాయం ఉన్న కోడెల సంరక్షణలో రాజన్న ఆలయ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్టికల్ 370 రద్దు అభినందనీయం.. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించిన కాంగ్రెస్ సీనియర్ నేత

**న్యూ ఢిల్లీ,** ఇటీవలే కాలంలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నేతలు కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు అనుకూలంగా మాట్లాడుతున్నారు. మోదీ ప్రభుత్వ నిర్ణయాలను సమర్థిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ముందు వరుసలో ఉండగా.. ఇప్పుడు ఆ లిస్ట్‌లోకి మరో కాంగ్రెస్ సీనియర్ నేత వచ్చి చేరారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ తాజాగా సమర్థించారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన అఖిలపక్ష బృందంలో భాగంగా ఇండోనేసియాలోపర్యటించిన ఖుర్షీద్ ఈ సందర్భంగా అక్కడ



మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కశ్మీర్‌కు చాలాకాలం ఒక పెద్ద సమస్య ఉండేది. ప్రత్యేక హెూదా ఇచ్చే రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ భారతదేశంలోని మిగతా ప్రాంతాల నుంచి జమ్ముకశ్మీర్ వేరుగా ఉందనే భావన చాలా కాలంగా ఉంది. తాము విడిగా ఉన్నామనే అభిప్రాయం అక్కడ చాలామందిలో ఉండేది. అయితే, 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో ఈ భావన తొలిగిపోయింది. ఈ నిర్ణయం జమ్ము కశ్మీర్‌లో అభివృద్ధికి బాటలు వేస్తోంది. కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చేశాక అక్కడ ఇటీవల జరిగిన ఎన్నికల్లో 65 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇది కశ్మీర్‌లో ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు దోహదపడిందని' అని ఖుర్షీద్ అన్నారు.

# స్మశాన వాటికకు స్థలం కేటాయించిన తర్వాతే మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టండి

**కొడంగల్, మే 30 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ నిర్మాణాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామ శివారులో మెడికల్ అండ్ వెటర్నరీ కళాశాల నిర్మాణం కోసం 60 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. మెడికల్ కాలేజీకి కేటాయించిన భూమిలో స్మశానవాటిక ఉందని, ఊరికి స్మశానం లేకపోతే ఎలా అంటూ గ్రామస్తులు నిలదీశారు. స్మశానవాటికకు 5 ఎకరాలను కేటాయించిన తరువాతనే కాలేజీ నిర్మాణం మొదలుపెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అప్పాయిపల్లి



గ్రామ సమీపంలో నీ 19 సర్వే నెంబర్‌లో మెడికల్ అండ్ వెటర్నరీ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న 60 ఎకరా లలో భూమిలో మెడికల్ కళాశాల భూమికి ఆనుకొని స్మశాన వాటిక ఉంది. స్మశాన వాటికకు ప్రత్యేకంగా ఐదు ఎకరాలు కేటా యించిన తర్వాతనే మెడికల్ కళాశాల పనులు ప్రారంభించాలని మెడికల్ కళాశాల పనులకు గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రస్తుతం స్మశాన వాటిక గ్రామానికి ఆనుకుని ఉందని ముస్ముందు గ్రామం మరింత విస్తరించినప్పుడు స్మశాన వాటిక ఇబ్బందులు తలెత్తె అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఏ పద్ధతిలోనైనా అణిచివేస్తాం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**గోవా:** యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్(%ఖుఱఅథ్ష్త్ర ాఱఅస్త్రష్ట్ర%) ఇవాళ సందర్శించారు. అక్కడ ఆయన నేవీ సైనికులను ఉద్దేశించి మాట్లాడారు. చాలా తక్కువ సమయంలోనే పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను, వాళ్ల ఉద్దేశాలను ధ్వంసం చేశామన్నారు. మనం ఎంతో శక్తివంతమైన దాడి చేశామని, ఆ దాడుల్ని విరమించుకునేలా చేయాలని పాకిస్థాన్ ప్రపంచ దేశాలను వేడుకున్నదని రాజ్‌నాథ్ తెలిపారు. మన సైనిక దళాలు ఎంతో వేగంగా, గాఢాంగా, స్పష్టమైన దాడులు చేశాయని, అసాధారణ రీతిలో ఆ దాడులు జరిగినట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదులకే కాదు, వాళ్లను పెంచి పోషించే వాళ్లకు కూడా స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు



తెలిపారు. సమగ్రమైన రీతిలో సాగిన ఆపరేషన్‌లో భారతీయ నౌకాదళ పాత్ర కూడా అద్భుతమైందని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పాకిస్థానీ నేలపై ఉన్న ఉగ్ర స్థావరాలను ఐఎఫ్ ధ్వంసం చేస్తే, ఆరేబియా సముద్రంలో ఉన్న భారత యుద్ధ నౌకలు.. పాకిస్థానీ నేవీని తీరానికి పరిమితం చేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం సైనిక చర్య మాత్రమే కాదు అని, ఉగ్రవాదంపై అది మూకుమ్మడి దాడి అని రాజ్‌నాథ్ చెప్పారు. పాక్ ఉగ్రవాదులను నాశనం చేసేందుకు ఏ పద్ధతినైనా అనుసరిస్తామని, పాక్ ఊహించలేని పద్ధతుల్లో ఆ చర్యలు ఉంటాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పాకిస్థాన్ ఆడుతున్న ప్రమాదకర ఉగ్రవాద ఆట ఇప్పుడు ముగిసిందన్నారు.

# గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు హైదరాబాద్ పై చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన జగదీష్ రెడ్డి



**హైదరాబాద్:** ఆంధ్రా మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 2004తోనే తెలంగాణలో చంద్రాబాబు చరిత్ర ముగిసిందని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధి ఆయన వల్లే జరిగిందంటే నవ్వొస్తుందంటూ ఎద్దేవా చేశారు. 2004లో సమైక్య ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం రూ.26 వేల లోపేనని స్పష్టం చేశారు. 2014 నుంచి ఆంధ్రలో మీ ఐదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గుర్తుచేసుకోవాలంటూ చరకలంటించారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని చెప్పారు. ఆంధ్రా మహానాడులో తెలంగాణ ముచ్చటెందుకని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. గోబెల్స్ కూడా సిగ్గుపడేలా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అన్నిరంగాలు అభివృద్ధిలో దూసుకుపోయాయని వెల్లడించారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన సమయంలో తెలంగాణాలో రూ.1.12 లక్షల తలసరి ఆదాయముంటే.. కేసీఆర్ పాలనలో రూ.3.70 లక్షలకు చేరిందన్నారు. ఇప్పటికి కూడా ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయ రూ.2.50 లక్షలు మాత్రమేనని వెల్లడించారు. నిజంగా మీ పరిపాలన గొప్పదే అయితే ఏపీ ఆదాయం ఎందుకు పెరుగుతలేదని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మీద ఆయనకు ప్రేమలేకన లేదా ఎప్పటికైనా హైదరాబాద్‌కు రావాల్సిందే కాబట్టి ఆంధ్రను వాడుకుని వదిలేద్దామనుకుంటున్నారా అని నిలదీశారు. చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి బడుగుల లింగయ్య యాదవ్

**సూర్యాపేట :** జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని, బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏండ్ల పాటు



ఉద్యమం నడిపి కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చావు అంచులకు కేసీఆర్ వెళితే 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. సాధించుకున్న ప్రత్యేక తెలంగాణను ఎలాగైనా అభివృద్ధి పథంలో ఉంచాలని పదేళ్ల పాటు కేసీఆర్ శ్రమించి అభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపాడన్నారు. నాటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ పరిస్థితులు, బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ చేసిన అభివృద్ధితో పాటు ఇతర కార్యక్రమాలపై మాట్లాడుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అన్ని నియోజకవర్గాల వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## ఇసుక టిప్పర్ ఢీ.. ద్విచక్రవాహనదారుడు మృతి

**మక్తల్ :** మండలంలో ఇసుక టిప్పర్ల అతివేగం ప్రజల ప్రాణాలు హరిస్తున్నాయి. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న ఘటనలో శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని గొల్లపల్లి క్రాస్ రోడ్డు వద్ద మంతన్ గౌడ్ గ్రామానికి చెందిన గోసాయి అంజప్ప (47)ను ఇసుక టిప్పర్ ఢీ కొనగా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సిలిండర్ స్టవ్‌లు మరమ్మతులు



చేసుకునే అంజప్ప శుక్రవారం ద్విచక్రవాహనంపై మరో గ్రామానికి వెళ్తుండగా మక్తల్ నుంచి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న ఇసుక టిప్పర్ ఢీ కొట్టి ఈడ్చుకెళ్లింది. దీంతో అంజప్ప అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నాడని గ్రామస్థులు తెలిపారు. అధికార పార్టీకి చెందిన ఇసుక కాంట్రాక్టర్లు తమకిష్టం వచ్చిన రీతిలో ఇసుక రీచ్‌లో నడపడంతో పాటు, అనుమతులు లేకున్నప్పటికీ రాత్రి సమయంలో వందలాది టిప్పర్లతో ఇసుకను రవాణా చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. ఇదిలా ఉండగా శుక్రవారం మరొక టిప్పర్ మక్తల్ మండలం జక్లేర్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దీంతో బస్సు వెనుక భాగం స్వల్పంగా దెబ్బ తింది.

## షాద్‌నగర్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాహనానికి ప్రమాదం..

**మహబూబ్‌నగర్ :** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న టీజీ 38 6669 నెంబర్ గల ఇన్నోవా కారును పక్కన నుండి వస్తున్న ఐ 20 కారు వేగంగా ఢీకొట్టింది. షాద్‌నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఎమ్మెల్యే కారుకు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం



అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఎమ్మెల్యేకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పోలీసులు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు

## పాక్‌లో ౯౦ రోజులు ఉన్నాడు.. సిమ్ కార్డులు దుర్వినియోగం చేశాడు.. పోలీసులకు చిక్కాడు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయటకొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న



వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్(%ూ×ూ%)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్(%×ూ×%) అధికారులను కలిసినట్లు అనుమానాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం కాసిమ్‌పై కేసు నమోదుచేసి, దర్యాప్తుచేస్తున్నామన్నారు.

## పేలిన టైరు.. సూర్యాపేటలో ట్రావెల్స్ బస్సు దగ్ధం

**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా మోతె వద్ద పెను ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలడంతో మంటలు చెలరేగాయి. శుక్రవారం తెల్లవారుజామున మోతె సమీపంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలిపోయింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. క్రమంగా మంటలు విస్తరించడంతో బస్సు దగ్ధమైంది. అయితే అందులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పించి.



# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని



అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి.

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్దతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే దమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్లది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో

# కంటితుడుపు మద్దతు ధరలు

**• ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం • స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి**

**న్యూఢిల్లీ,మే30:** వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేషమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు– ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు– వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప – రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే– మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు–బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 – 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే– దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

# శనీశ్వర అనుగ్రహం పొందాలి ! (ఆధ్యాత్మిక చింతన )

**కాకినాడ,మే30:** శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమా గ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం– అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామ ధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వ రుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.





# 370 ఆర్టికల్ రద్దు సమర్థనీయం

**• ఆ ప్రాంత ఇప్పడు దేశంలో మమేకం అయ్యింది**

**• అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది**

**• కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్**

**న్యూఢిల్లీ,మే30:** జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు– ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా–టైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేథావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు– చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరిం చాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడ మే కాకుం డా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి బలవన్మరణం

## గ్రామపంచాయతీ ముందు స్థానికుల ధర్నా

**యాచారం, మే30 :** ఇందిరమ్మ ఇల్లు రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతపట్ల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. దీనికి సంబంధించి సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం.. చింతపట్ల గ్రామానికి చెందిన దొడ్డి అశోక్ (44) అనే వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి సొంతిల్లు లేకపోవడంతో ఇందిరమ్మ లిస్టులో అతని పేరు సైతం వచ్చింది. కానీ చివరిలో తన పేరు లిస్టులో లేకపోవడంతో అతను తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. గ్రామంలో ఇల్లు మంజూరైన వారందరూ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసుకొంటున్నారు. కానీ అశోక్ పేరు లేకపోవడంతో అతను ఆవేదన చెందాడు. ఇంట్లో తెల్లవారుజామున ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. నా చావుకు కారణం ఇందిరమ్మ ఇల్లు రాకుండా చేసిన కాంగ్రెస్ నాయకులు అని తన చేతిపై రాసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. అతనికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు.సంఘటన స్థలాన్ని సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై సత్యనారాయణ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి ఘటనపై పూర్తిస్థాయిలో ఆరా తీశారు. గత కొన్నేళ్లుగా సొంత ఇంటికోసం అతను ఎంత గానో ఇబ్బందులకు గురవుతున్నట్లు అతని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇంటి స్థలం లేకున్నప్పటికీ ఇంటి స్థలం



చూసుకునేలోపే మంజూరు చేసిన ఇంటిని రద్దు చేశారని వారు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన మోసంతోనే తన భర్త మృతి చెందినట్లు మృతుని భార్య కన్నీరు మున్నీరుగా విలపించింది. ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతోనే తన భర్త ఉరేసుకొని చనిపోయాడని, తన ముగ్గురు ఆడబిడ్డలను ఎలా పోషించాలని బోరున విలపించింది. ఆమె అర్తనాదాలు అందరిని కంటతడి పెట్టించాయి. గతంలో గ్రామ వార్డు సభ్యునిగా పనిచేసినప్పటికీ అశోక్ సొంత ఇల్లు లేకపోవడం ఎంతో బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళనచింతపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అశోక్ మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, బీఆర్ఎస్, సీపీఎం తదితర పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు ఒక సారిగా మిన్నంటాయి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యకుడు రమేశ్ గౌడ్ నాయకులు లిక్కి నర్సింహారెడ్డి, వెంకటయ్య, యాదయ్య గౌడ్, కాజు, గోపాల్ చేరుకొని గ్రామస్తుల ధర్నాకు మద్దతు తెలిపారు. పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న రెండెకరాల ప్రభుత్వ స్థలాన్ని ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేసి, వెంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన అధికారులను కోరారు. గ్రామపంచాయతీ ముందు కొన్ని గంటల పాటు ధర్నా కొనసాగిస్తున్నా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు కొంచెమైనా స్పందించకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి బాధితుని కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని, లేకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు.

# అప్పుల వివాదం.. యువకుడి దారుణ హత్య..




**బండ్లగూడ, మే 30:** ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్నేహితుడే అతడిని మట్టుబెట్టాడు. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుద్వేల్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్నేహితులైన సిద్ధార్థ రెడ్డి, సాయి కార్తీక్ మధ్య డబ్బులు విషయంలో గొడవ జరిగింది. గురువారం అర్ధరాత్రి వీరు బుద్వేల్‌లో ఉన్న ఓ గదిలో మద్యం సేవించారు. గతంలో సిద్ధార్థ రెడ్డి వద్ద సాయి కార్తీక్ రూ. 8 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. డబ్బుల విషయంలో మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో సాయి కార్తిక్‌పై సిద్ధార్థ రెడ్డి దాడి చేయడంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద 10 గేట్లు ఎత్తివేత



**మహబూబ్‌నగర్:** ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు కృష్ణ, తుంగభద్ర నదులకు వరద మొదలైంది. కృష్ణమ్మకు ఒక్కసారిగా ప్రవాహం పెరగడంతో జూరాల ప్రాజెక్టుకు వరద కొనసాగుతున్నది. ఎగువనుంచి 97 క్యూసెక్కుల వరస్తుండటంతో ప్రాజెక్టు 10 గేట్లను తెరిచిన అధికారులు దిగువకు 90,394 క్యూసెక్కులను శ్రీశైలం జలాశయం వైపు విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 9.657 టీఎంసీలు కాగా, ఇప్పుడు 7.740 టీఎంసీలు ఉన్నాయి. జూరాల నిటీమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 317.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉన్నది.ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. జూరాల ప్రాజెక్టు నుంచి 90,394 క్యూసెక్కులు, సుంకేశుల జలాశయం నుంచి 8,824 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీంతో ఉదయం 6 గంటల సమయానికి ప్రాజెక్టులో 818.20 అడుగల నీటిమట్టం ఉంది. నీటి నిల్వ 39.55 టీఎంసీలు ఉన్నాయి.కాగా, వర్షాకాలం ఇంకా ప్రారంభం కాకముందే ప్రధాన నదులకు వరద పోటెత్తడం ఇదే తొలిసారి. నాలుగు రోజుల కిందట కృష్ణానదికి స్వల్పంగా వచ్చిన వరద క్రమంగా పెరుగుతూ కొన్ని గంటల్లోనే జూరాల నిండిపోయింది. శుక్రవారం వరకు ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నదని, దీంతో మరిన్ని గేట్లు తెరిచే అవకాశం ఉన్నదని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉగ్రవాదుల మృతికి సంతాపమా..? కొలంబియా

## ప్రభుత్వ వైఖరి పట్ల శశిథరూర్ అసహనం

**పహల్గాం** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, మరణించిన ఉగ్రవాదులపట్ల కొలంబియా (%జశీశ్రీశీఎఱఠ%) ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు.పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి




వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు.దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించిందని ఈ సందర్భంగా శశిథరూర్ గుర్తు చేశారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని వెల్లడించారు. పాక్‌లో వినియోగంలో ఉన్న రక్షణ పరికరాల్లో దాదాపు 81శాతం చైనా నుంచి దిగుమతి చేసుకున్నవేనని తెలిపారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు థరూర్ వెల్లడించారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం : ఇడికూడ వెంకటేశ్



**చండూరు, మే 30 :** ప్రతి రోజు యోగా చేయడం వల్ల మానసిక ఆరోగ్యం పొందవచ్చు అని యోగా నిర్వాహకుడు ఇడికూడ వెంకటేశ్ అన్నారు. అంతర్జాతీయ యోగా వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్‌తో యోగాసనాలు వేయించారు. చండూరు మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా నేర్పించనున్నట్లు తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి చదువుల్లో అద్భుతంగా రాణిస్తారన్నారు.

# భారత సైనిక శక్తిపై రేవంత్ వ్యాఖ్యలు

## బాధ్యతారాహిత్యం.. మండిపడ్డ రావుల శ్రీధర్ రెడ్డి

**హైదరాబాద్ :** జై హింద్ యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో భారత సైన్యాన్ని భాగస్వామ్యం చేయొద్దన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం మెప్పుకోసమే రేవంత్ రెడ్డి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. భారత సైన్యానికి సంబంధించిన రహస్య అంశాలను బయటపెట్టాలని అనడం కరెక్ట్ కాదన్నారు. నకిలీ దేశభక్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఇదే రేవంత్ రెడ్డి సైనికులకు మద్దతుగా ర్యాలీ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అసలు కాశ్మీర్లో కుంపటి పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే పిఓకే ఇండియాకు వచ్చేదని సీఎం రేవంత్ రెడ్డి అనడం పెద్ద జోక్ అని అన్నారు. రాహుల్



గాంధీ మెప్పుకోసం రేవంత్ రెడ్డి సైనికులపై మాట్లాడారని ఆగ్రహించారు. కాంగ్రెస్ పార్టీ దేశం మీదకు ఎలాంటి నాయకులను వదులుతుందో ప్రజలు గమనించాలి అని.. కాంగ్రెస్, బిజెపిలో సైనికుల త్యాగాలను అవమానించడం సరికాదన్నారు. సైనిక దళాలకు దేశం యావత్ అండగా ఉండాలన్నారు. రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీ వెళ్లిన రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. భారత ఆర్మీ శక్తి సామర్థ్యాలను రేవంత్ రెడ్డి శంకించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశం మీదకు ఎలాంటి నాయకులను వదులుతుందో ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణను కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పాలన చూసి కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, బిఆర్ఎస్ తెలంగాణలో బలమైన శక్తి అని ఈ సందర్భంగా రావుల స్పష్టం చేశారు. బిజెపిలో బీఆర్ఎస్ విలీనం కాదన్నారు. విలీనం కావాల్సిన అవసరం బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు లేవని, ఇలాంటి చర్చలకు తావే లేదని ఆయన పేర్కొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కోరం కనకయ్య



**టేకులపల్లి, మే 30 :** ఉపాధి హామీ పథకాన్నిపేదలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామ పంచాయతీ రాజారామ్ తండాలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి శ్రామికులకు రాజారామ్ తండా నందు 100 బాస్కెట్లు (బొచ్చలు), 60 గడ్డపారులు పంపిణీ చేశారు. అలాగే బోడు గ్రామ పంచాయతీ బోడు గ్రామం నందు పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 100 బొచ్చలు, 60 గడ్డపారలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాది హామీ పథకం పేదలకు మంచి వరమని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రతిరోజు ప్రతి శ్రామికుడు రూ.307 పనిని ఖచ్చితంగా కొలతల ప్రకారం చేయాలన్నారు. మండలంలో బోరు బావి ఉన్న ప్రతి రైతు విధిగా ఫారం పాండ్ పనులు వారి భూముల్లో నిర్మించుకుని ఆర్థికంగా పురోగతి చెందాలని ఆకాంక్షించారు. పండ్ల తోటలు పెంపకం, మునగ సాగు, చేప పిల్లల పెంపకం, పశువులకు, మేకలకు షెడ్లు ఉపాధి హామీ నుంచి ఇస్తున్నందున మండలంలో ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి శ్రామికుడు తప్పక ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.


# ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలను పోషించేందుకు.. దొంగగా మారిన వ్యక్తి

**బెంగళూరు:** ఒక వ్యక్తికి ముగ్గురు భార్యలు ఉన్నారు. వారిని చూసుకోవడంతోపాటు 9 మంది పిల్లలను పోషించేందుకు అతడు దొంగగా మారాడు. ఒక కుమారుడికి దొంగతనంలో ట్రైనింగ్ కూడా ఇచ్చాడు. తండ్రీకొడుకులు కలిసి చోరీలకు పాల్పడ్డారు. ఒక దొంగతనం కేసులో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల బాబాజాన్‌కు ముగ్గురు భార్యలున్నారు. శ్రీరంగపట్నం, అనేకల్, చిక్కబళ్లాపురలో విడివిడిగా వారు నివసిస్తున్నారు. అతడికి 9 మంది సంతానం. ఎనిమిది మంది కుమార్తెలు కాగా ఒక కుమారుడు. కాగా, ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలున్న పెద్ద కుటుంబాన్ని పోషించేందుకు బాబాజాన్ దొంగగా మారాడు. బెంగళూరులో వరుస దొంగతనాలకు



పాల్పడ్డాడు. మైనర్ కుమారుడికి చోరీలు చేయడంలో శిక్షణ ఇచ్చాడు. మే 7న బెట్టదసనపురలోని 56 ఏళ్ల మహిళ ఇంట్లో తండ్రీకొడుకులు చోరీకి పాల్పడ్డారు. బట్టలు ఆరవేసేందుకు ఆమె టెర్రస్ పైకి వెళ్లగా ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదును దొంగిలించారు.మరోవైపు ఫిర్యాదు అందుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. చివరకు బాబాజాన్, అతడి మైనర్ కుమారుడ్ని పట్టుకున్నారు. ఆ వ్యక్తిని ప్రశ్నించగా ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలున్న పెద్ద కుటుంబాన్ని పోషించేందుకు దొంగగా మారినట్లు పోలీసులకు చెప్పాడు. అతడ్ని విచారించడంతో 9 చోరీ కేసులను ఛేదించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. 180 గ్రాముల బంగారం, 550 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం, కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

# బాణసంచా కర్మాగారంలో పేలుడు.. ఐదుగురు మృతి, పలువురికి గాయాలు



**చండీగఢ్:** బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగింది. పేలుడు ధాటికి రెండస్తుల బిల్డింగ్ కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వలస కూలీలు మరణించారు. సుమారు 30 మంది గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. పంజాబ్‌లోని శ్రీ ముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సింగ్‌వాలా గ్రామ శివార్లలో ఉన్న క్రాకర్స్ తయారీ, ప్యాకేజింగ్ యూనిట్‌లో పేలుడు జరిగింది. పేలుడు తీవ్రత వల్ల రెండు అంతస్తుల భవనం కూలిపోయింది. ఈ సంఘటనలో ఐదుగురు వలస కూలీలు మరణించారు. సుమారు 30 మంది కూలీలు గాయపడ్డారు.కాగా, ఈ సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు. తార్సేమ్ సింగ్‌కు చెందిన బాణసంచా కర్మాగారంలో పేలుడు జరిగిందని లాంబి డీఎస్పీ జస్పాల్ సింగ్ తెలిపారు. పేలుడు వెనుక గల కారణం గురించి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. క్రాకర్స్ ఫ్యాక్టరీలో పని చేసే కార్మికుల్లో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందినవారని అన్నారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.

# పేదల వైద్య సేవలకు సహకారం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్, మే 30 :** పేదల వైద్య సేవలకు సహకారం అందిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లాలాగూడ నివాసి వసంత, తుకారం గేట్ నివాసి మణెమ్మలు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యేకు సమాచారం అందింది. ఈ క్రమంలో వారికి రూ. మూడు లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను, చెక్కులను సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. నిరుపేదలు వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫల్‌మండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నాని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగులు చికిత్స పొందేందుకు వీలుగా ఈ పత్రాలను అందించామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

# సడన్‌గా ఇంగ్లండ్‌కు కేఎల్ రాహుల్.. ఎందుకంటే



**ముంబై:** టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్. హుటాహుటిన ఇంగ్లండ్ వెళ్లనున్నాడు. సోమవారం అతను ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధం అవుతున్నాడు. జూన్‌లో ఇంగ్లండ్‌తో జరిగే టెస్టు సిరీస్‌కు రెఢీ అవుతున్న సీనియర్ టీమిండియా క్రికెటర్.. ప్రిపరేషన్ కోసం ముందే వెళ్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపు ఆడిన కేఎల్ రాహుల్.. ప్రస్తుతం ఇంగ్లండ్‌లో టూరు చేస్తున్న ఇండియా సీనియర్ల టెస్టు సిరీస్ కు ఎంపికైన అతను.. ప్రాక్టీసు కోసం ముందే ఇంగ్లండ్‌కు వెళ్లాలనుకుంటున్నాడు. దీని కోసం అతను బీసీసీఐ నుంచి పర్మిషన్ కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇంగ్లండ్ లయన్స్‌తో ఇండియా ఏ జట్టు టెస్టు మ్యాచ్ ఆడనున్నది. మే 30వ తేదీ నుంచి క్యాంటర్ బరీలో తొలి టెస్టు జరగనున్నది అయితే ఆ మ్యాచ్‌ను రాహుల్ అందుకోలేడు. కానీ రెండవ మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతి పొందిన కేఎల్ రాహుల్.. తొందరగా ఇంగ్లండ్ వెళ్లేందుకు రెఢీ అయ్యాడు. సోమవారం ఇంగ్లండ్‌కు రాహుల్ వెళ్తున్నాడని, ఇండియా ఏ తరపున రెండో అనధికార టెస్టులో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.జూన్ 6వ తేదీన ఇండియా ఏ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య రెండో అన్‌అఫీషియల్ టెస్టు ప్రారంభం ‌కానున్నది. ఇక సీనియర్ మెన్స్ క్రికెట్ జట్టు జూన్ 13వ తేదీన ప్రాక్టీసు మ్యాచ్ ఆడనున్నది. 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జూన్ 20వ తేదీ నుంచి లీడ్స్‌లో ప్రారంభంకానున్నది.

# ఆర్సీబీ ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే నా భర్తకు విడాకులిస్తా






ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ప్రతిసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ.. 18వ సీజన్‌లో ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. లీగ్ దశ నుంచి అదరగొట్టిన బెంగళూరు జట్టు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత విజయంతో అంతిమ పోరుకు అర్హత సాధించింది. దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆనందాలకు అవధుల్లేవు. ఈ సారి ఎలాగైన ఉన్నారు.గురువారం మ్యాచ్ సందర్భంగా స్టేడియంలో ఆర్సీబీ ఫ్యాన్స్ సందడి చేశారు. జట్టుకు మద్దతుగా పెద్ద ఎత్తున ప్లకార్డులను ప్రదర్శించారు. తమ అభిమాన క్రికెటర్‌కు ఛీరప్ ఇచ్చారు. ఈ క్రమంలో ఓ యువతి ప్రదర్శించిన ప్లకార్డ్ ఆసక్తికరంగా మారింది. ఈ సారి ఫైనల్లో ఆర్సీబీ జట్టు గెలవకపోతే తన భర్తకు విడాకులు ఇచ్చేస్తా అంటూ పేర్కొంది. 'ఈ సారి ఫైనల్లో ఆర్సీబీ జట్టు ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే.. నా భర్తకు విడాకులు ఇస్తా' అంటూ ప్లకార్డును ప్రదర్శించింది. దానిపై 'కింగ్ కోహ్లీ' హ్యాష్‌ట్యాగ్ జోడించింది. ప్రస్తుతం ఈ ఫొటో తెగ వైరల్ అవుతోంది.

# ఫైనల్లో ఆర్సీబీ గెలిస్తే పబ్లిక్ హాలిడే ప్రకటించాలి..
# సీఎం సిద్ధరామయ్యకు ఫ్యాన్స్ విజ్ఞప్తి





ఐపీఎల్ ట్రోఫీ కోసం నిరీక్షిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 'ఈ సాలా కప్ నమదే' నినాదంతో ప్రతిసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న ఆర్సీబీ.. 18వ సీజన్‌లో ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. లీగ్ దశ నుంచి అదరగొట్టిన బెంగళూరు జట్టు క్వాలిఫయర్ 1లో పంజాబ్ కింగ్స్‌పై అద్భుత విజయంతో అంతిమ పోరుకు అర్హత సాధించింది. దాదాపు తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించడంతో ఆర్సీబీ ఫ్యాన్స్ ఆనందాలకు అవధుల్లేవు. ఈ సారి ఎలాగైన జట్టు గెలుస్తుందన్న ధీమాతో ఉన్నారు.కు ఓ కీలక విజ్ఞప్తి చేశారు. బెలగావి జిల్లాకు చెందిన శివానంద్ మల్లనావర్ ఈ మేరకు సీఎంకు లేఖ రాశారు. ఈసారి ఫైనల్లో బెంగళూరు జట్టు గెలిస్తే ఆ రోజును కర్ణాటక ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సీఎంను కోరారు. అంతేకాదు ప్రతి ఏటా ఆ రోజును పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలన్నారు. ఆర్సీబీ విజయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర ు(ఆర్‌స ీ బీ).. అదరగొట్టింది. తమ చిరకాల కలను సాకారం చేసుకునేందుకు మరో అడుగు ముందుకేసింది. లీగ్ దశ జోరును కీలకమైన ప్లేఆఫ్స్‌లోనూ కొనసాగిస్తూ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించింది. వార్ వన్‌సైడ్ అన్నట్లు ఏకపక్షంగా సాగిన పోరులో ఆర్సీబీ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఘన విజయంతో 2016 తర్వాత తొలిసారి ఐపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బెంగళూరు జట్టు ఐపీఎల్ ఫైనల్ చేరడం ఇది నాలుగోసారి. ఇంతకు ముందు 2009, 2011, 2016లో బెంగళూరు తుది పోరుకు అర్హత సాధించింది. అయితే, ఇప్పటివరకూ ఒక్కసారి కూడా కప్పు కొట్టలేదు.

# 14 ఏళ్ల ఐపీఎల్ స్టార్‌ను కలిసిన ప్రధాని మోదీ



**పాట్నా:** వైభవ్ సూర్యవంశీ .. ఐపీఎల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఆ 14 ఏళ్ల కుర్రాడు.. ఈ యేటి ఐపీఎల్‌లో సెంచరీ చేశాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఆ టీనేజర్‌ను ఇవాళ ప్రధాని మోదీ(%ావీ వీశీఎఱ%) కలుసుకున్నారు. బీహార్ పర్యటనలో ఉన్న మోదీ.. పాట్నా విమానాశ్రయంలో వైభవ్‌ను మీట్ అయ్యారు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్యవంశి వీర ప్రతాపం చూపించి కేవలం 35 బంతుల్లో సెంచరీ కొట్టిన విషయం సమయంలో.. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు.ఐపీఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశి మొత్తం 252 రన్స్ స్కోర్ చేశాడు. అయితే జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై అతను చెలరేగిన తీరు అద్వితీయం. తన స్ట్రోక్ ప్లేతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడతను.

# క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ



**సింగపూర్ :** సింగపూర్ ఓపెన్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 19-21, 21-16, 21-19తో ఏడోసీడ్ సాబర్ కర్యమన్, రెజా పాహ్లెవి(ఇండోనేషియా)పై అద్భుత విజయం సాధించింది. గంటా 14 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్‌ను చేజార్చుకున్న సాత్విక్, చిరాగ్ పుంజుకుని పోటీలోకి వచ్చారు.కండ్లు చెదిరే స్మాష్‌లకు తోడు నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించిన మన జోడీ వరుస గేముల్లో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో సింగిల్స్‌లో ప్రణయ్ 16-21, 14-21తో పొపోవ్(ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో పీవీ సింధు 9-21, 21-18, 16-21తో చెన్ యుఫీ(చైనా) చేతిలో ఓడి నిష్క్రమించింది. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్‌కపూర్, రుత్వికా శివానీ జంట పోరాటం ముగిసింది.

# బ్యాంకింగ్ మోసాలు 36 వేల కోట్లు..
# బెడిసికొడుతున్న రిజర్వు బ్యాంక్ ప్రయత్నాలు



2024-25లో తగ్గిన ఫ్రాడ్.. నష్టాలు మూడింతల రిజర్వుబ్యాంక్ వార్షిక నివేదికలో వెల్లడి ముంబై, మే 29: బ్యాంకింగ్‌లో మోసాలను నియంత్రించడానికి రిజర్వు బ్యాంక్ చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. రుణ ఖాతాలు, డిజిటల్ చెల్లింపులకు సంబంధించి సంఖ్య పరంగా తగ్గినప్పటికి విలువ పరంగా చూస్తే మాత్రం మూడింతలు పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన తన వార్షిక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంచేసింది.2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.36,014 కోట్ల విలువైన మోసాలు జరిగాయని తెలిపింది. అంతక్రితం ఏడాది రూ.12,230 కోట్ల మోసాలు జరిగాయి. సంఖ్యపరంగా చూస్తే మాత్రం 2023-24లో 36,060 మోసాలు జరగగా, ఆ తర్వాతి ఏడాదికిగాను 23,953కి తగ్గాయి. ప్రధానంగా 122 కేసులకు సంబంధించి సుప్రీంకోర్టు గడిచిన ఆర్థిక సంవత్సరంలో వర్గీకరించడం వల్లనే విలువ భారీగా పెరిగిందని తెలిపింది.బ్యాంకింగ్ మోసాల్లో డిజిటల్ పేమెంట్లు, కార్డు, ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా ఉన్నాయని పేర్కొంది. మొత్తం మోసాల్లో 60 శాతం మోసాలు ప్రైవేట్ రంగ బ్యాంకుల్లోనే జరిగాయని తెలిపింది. మొత్తం విలువల్లో వీటి వాటా 71 శాతంగా ఉన్నది. కార్డు/ఇంటర్నెట్ ద్వారా జరిగే మోసాలు అధికంగా 13,516గా నమోదయ్యాయి. మొత్తం 23,956 మోసాల్లో వీటి వాటా 56.5 శాతంగా ఉన్నది. లక్ష రూపాయల కంటే అధికంగా నమోదైన మోసాల గురించి ఆర్బీఐ వివరించింది.25% పెరిగిన కరెన్సీ ప్రింటింగ్ ఖర్చులు కరెన్సీ ప్రింటింగ్ కోసం పెట్టే రిజర్వుబ్యాంక్ గరిష్ఠ స్థాయిలో ఖర్చు చేస్తున్నది. గతేడాదికిగాను కరెన్సీల ప్రింటింగ్ కోసం రూ.6,372.8 కోట్ల నిధులను ఖర్చు చేసింది. అంతక్రితం ఏడాది ఖర్చు చేసిన రూ.5,101.4 కోట్లతో పోలిస్తే 25 శాతం పెరిగినట్టు తన వార్షిక నివేదికలో వెల్లడించింది. నోట్లు సంఖ్య ఆరు శాతం అధికం కాగా, విలువ పరంగా చూస్తే 5.6 శాతం పెరిగాయి. కరెన్సీ ప్రింటింగ్‌లో రూ.500 నోట్ 86 శాతం వాటా కలిగివున్నది. క్రితం ఏడాదితో పోలిస్తే స్వల్పంగా తగ్గింది. అలాగే రూ.10 డినామినేషన్ బ్యాంక్ నోట్ వాటా 16.4 శాతంగా ఉన్నది. మొత్తం బ్యాంక్ నోట్ల సర్క్యులేషన్‌లో రూ.10, రూ.20, రూ.50 మొత్తంగా 31.7 శాతం వాటా కలిగివున్నది. రెండేండ్ల క్రితం రద్దు చేసిన రూ.2 వేల నోట్లలో ఇప్పటి వరకు 98.2 శాతం నోట్లు బ్యాంకుల వద్ద జమ అయ్యాయి. ప్రస్తుతం మార్కెట్లో రూ.2, 5, 10, 20, 50, 100, 200, 500 నోట్లు చలామణిలో ఉన్నాయి.బ్యాలెన్స్ షీట్ పెరుగుదల రిజర్వు బ్యాంక్ బ్యాలెన్స్ షీట్ ఏడాది ప్రాతిపదికన 8.20 శాతం ఎగబాకి రూ.76.25 లక్షల కోట్లకు చేరుకున్నది. నగదు నిల్వలు అత్యధికంగా ఉండటంతో గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్..కేంద్ర ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లింపులు జరిపింది. పసిడి ఆస్తులు 52.09 శాతం అధికమవగా, దేశీయ పెట్టుబడులు 14.32 శాతం, విదేశీ ఇన్వెస్ట్‌మెంట్లు 1.70 శాతం అధికమయ్యాయి.పసిడి నిల్వలు హైజంప్‌రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న పసిడి నిల్వలు రికార్డు స్థాయిలో దూసుకుపోయాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక నివేదికలో పసిడి విలువ ఏడాది ప్రాతిపదికన 57.12 శాతం ఎగబాకి రూ.4,31,624.8 కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతోపాటు ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడం వల్లనే విలువ పెరిగిందని వెల్లడించింది. మార్చి 31, 2024 నాటికి గోల్డ్ రిజర్వులు రూ.2,74,714.27 కోట్లుగా ఉన్నది.ఆర్బీఐ నివేదికలో కీలక అంశాలు..ముక్కలు చేసిన నోట్లతో కణ బోర్డులను తయారు చేస్తున్నారు.డిజిటల్ కరెన్సీ లావాదేవీలు రూ.1,016 కోట్లుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది రూ.234 కోట్లుగా ఉన్నాయి.ప్రస్తుతం రిజర్వుబ్యాంక్ వద్ద 879.58 మెట్రిక్ టన్నుల విలువైన గోల్డ్ రిజర్వులు ఉన్నాయి. అంతక్రితం ఏడాది 822.10 మెట్రిక్ టన్నులు ఉన్నాయి.311.38 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి ఆస్తులు కలిగివుండగా, మిగతా 568.20 మెట్రిక్ టన్నుల విలువైన పసిడి బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ల వద్ద ఉన్నది.గడిచిన ఆర్థిక సంవత్సరంలో అదనంగా 54.13 మెట్రిక్ టన్నుల విలువైన పసిడిని కొనుగోలు చేసింది.

# నూతన గనులను సాధించుకోవాలి

### కోలిండియా, సింగరేణిపై కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, :** వచ్చే రోజుల్లో ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించే విషయంలో ప్రభుత్వరంగ బొగ్గు సంస్థలు డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేసేలా సమాయత్తం కావాలని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బొగ్గు సంస్థల మనుగడకు కొత్త గనులను పెంచుకోవడం అత్యంత అవసరమని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం ద్వారా వినియోగదారులకు బొగ్గు అందుబాటులోకి తీసుకురావచ్చని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గి ప్రజలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి కోలిండియా, సింగరేణి ఉన్నతాధికారులు హాజరయ్యారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం హైదరాబాద్ సింగరేణిభవన్ నుంచి సమీక్షలో పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలు తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా తదితర అంశాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పలు సూచనలు చేశారు. కార్మికుల జీతాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గించాలని సూచించారు. ఇందుకోసం కార్మిక సంఘాల సహకారాన్ని తీసుకోవాలని, పని సంస్కృతిని మెరుగుపరచాలని కోరారు.రహస్య పత్రాలను లీక్‌చేస్తే కఠిన చర్యలు సింగరేణి సంస్థకు సంబంధించిన రహస్య సమాచారాన్ని బయటకు లీక్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంస్థ డైరెక్టర్ (పీపీ అండ్ పర్సనల్) హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఒక సర్క్యులర్ జారీచేశారు. కంపెనీ రహస్య పత్రాలు తమకు ఇవ్వాల్సిందిగా కొందరు వ్యక్తులు ఉద్యోగులను, అధికారులను బెదిరిస్తున్నట్లు, ఒత్తిడికి గురిచేస్తున్నట్లు తెలుస్తున్నదని, అలాంటి వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్నా లెక చేయాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.

# పసిడి కొనుగోళ్లకు ధరల షాక్



2025-26లో 10 శాతం వరకు తగ్గనున్న డిమాండ్: ఇక్రా నివేదికలో వెల్లడి ముంబై, మే 29: రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారం ధరలు 33 శాతం పెరగడం ఇందుకు కారణమని తెలిపింది.2024-25లో కడ్డీల వినిమయం 17 శాతం, నాణేలు 25 శాతం చొప్పున పెరిగాయని పేర్కొంది. అంతర్జాతీయంగా మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్లాయని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్రూపు హెడ్ జితిన్ మక్కర్ తెలిపారు.ఈ ఏడాది కడ్డీలు, నాణేల డిమాండ్ 10 శాతం మించే అవకాశాలు లేదని ఆయనస్పష్టంచేశారు. రిటైల్ విస్తరణ, అసంఘటిత విభాగం అధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్నదంటున్న ఆయన.. పెరుగుతున్న ధరల కారణంగా వినియోగం తగ్గుతున్నప్పటికీ, పండుగ సీజన్‌లో డిమాండ్ తగ్గే అవకాశాలు లేవని స్పష్టంచేశారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బంగారు ఆభరణాల వినిమయం విలువలో గణనీయమైన 28 శాతం పెరుగుదల కనిపించింది. ఈ ఏడాది కూడా ఇదే తరహా పెరుగుదల ఉంటుందని పేర్కొంది.ధరలురికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల కారణంగా బంగారు ఆభరణాల వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆభరణాల వినిమయం 9 శాతం నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశాలున్నాయని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. పెరిగే అవకాశాలు తక్కువే..ప్రస్తుతం కొనసాగుతున్న బంగారం ధరలు ఈ ఏడాది ఇదే స్థాయిలో కొనసాగే అవకాశాలున్నాయని ఇక్రా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా ఏదైనా అనిశ్చిత పరిస్థితులు నెలకొంటే తప్ప ధరల్లో పెద్దగా మార్పులు ఉండవని తెలిపింది.రూ.500 తగ్గిన తులం ధర గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.500 దిగొచ్చింది. దీంతో పది(గ్రాముల విలువ రూ.99 వేల దిగువకు రూ.98,500కి పడిపోయింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతే స్థాయిలో తగ్గి రూ.98 వేలుగా నమోదైంది. కానీ, వెండి ధరలు యథాతథంగా ఉన్నాయి. కిలో వెండి రూ.1,00,000గా ఉన్నది.

## భైరవం' సినిమా రివ్యూ.. ముగ్గురు హీరోలు హిట్ కొట్టారా?



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం, ప్రమోషనల్ కంటెంట్ సినిమా బజ్ ఇవ్వడంతో సినిమాపై హైప్ ఏర్పడింది. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. మరి తెలుగు ప్రేక్షకులుని ఎంతలా మెప్పించింది? గ్యాప్ తీసుకొని వచ్చిన ఈ ముగ్గురు హీరోల ఖాతాలో హిట్ పడిందా ? రివ్యూలో చూద్దాంకథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహితస్య) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్లై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.కథా విశ్లేషణ: ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని అయ్యాడు.చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లిస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్ఫై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం%ొ% ఇవన్నీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.ఫస్ట్ మంచి కథనానికి బీజం వేస్తుంది. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టుకోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు. కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఫోర్స్ ఫుల్ గా అనిపిస్తాయి. గరుడన్ సమస్య కొత్తదనం లేని స్క్రీన్ ప్లే. తెలుగులోనూ అదే మైనస్ గా కనిపించింది. ఒక దశలో కథ ఊహకు అందిపోతుంది. అయితే మాస్ కమర్షియల్ సినిమాలని ఇష్టపడే ఆడియన్స్ కావాల్సిన కంటెంట్ అయితే ఇందులో వుంది.నటీనటులు నటన: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చారు. తెరపై వారి కెమిస్ట్రీ ఓ కొత్త ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ఒకరెక్కువ ఒకరు తక్కువ అని కాకుండా ముగ్గురూ పాత్రల్లో ఒదిగిపోయారు. బెల్లంకొండ యాక్షన్ లో ఆకట్టుకున్నాడు. పూనకాలు ఎలివేషన్లు మాస్ ని మెప్పించేలా వున్నాయి. మనోజ్ పవర్ ఫుల్ గా కనిపించాడు. తన ప్రజెన్స్, డైలాగ్ చెప్పే తీరు కమర్షియల్ సినిమాకి పర్ఫెక్ట్. నారా రోహిత్ తన పరిణతి చూపించాడు. తన పాత్రలో ఒదిగిపోయాడు. లవ్ స్టోరీలు ఈ కథలో సింక్ అవ్వలేదు. అతిథి శంకర్, ఆనంది, దివ్యా పిళ్లై పాత్రలు చెప్పుకునేలా లేవు. వెన్నెల కిషోర్ నవ్వించలేపోయాడు. జయసుధ ఎప్పటిలానే హుందాగా కనిపించారు. మిగతా నటులు పరిధిమేర కనిపించారు.టెక్నికల్ గా: టెక్నికల్ గా సినిమా డీసెంట్ గా వుంది. శ్రీచరణ్ బీజీఎం బావుంది. యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. పాటలు రిజిస్టర్ కాలేదు. హరి కెమరా వర్క్ సినిమాకి మంచి ఫీల్ ని తీసుకొచ్చింది. గుడి సెట్ రియల్ గా వుంది. ఎడిటర్ ఇంకాస్త పదునుగా వుండాల్సింది. సినిమా బిగినింగ్, సెకండ్ హాఫ్ లో కొన్ని సీన్స్ ఇంకాస్త షార్ప్ గా చెప్పాల్సింది. కొన్ని డైలాగులు పేలాయి. దర్శకుడు విజయ్ మాస్ కి నచ్చే ఎంటర్టైనర్ ని ఇవ్వగలిగాడు.ప్లస్ పాయింట్స్ కథ నేపథ్యం బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటన మాస్ యాక్షన్, నిర్మాణ విలువలు మైనస్ పాయింట్స్ కొత్తదనం లేని కథనం ఫోర్స్ గా అనిపించే కొన్ని కమర్షియల్ ఎలిమెంట్స్


రేటింగ్: 3/5

## తప్పు చేస్తేనే క్షమాపణలు చెబుతాను.. కన్నడ భాష వివాదంపై కమల్ హాసన్



మిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ (%ఖుఝిఖ్రీ ఝుఖయిఅ%) చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. కన్నడ (%ఖుఅఖుఝు%) భాషపై చేసిన వ్యాఖ్యలకు గానూ ఆయన బహిరంగ క్షమాపణలు (%జూబఎశ్రీఅఏ ఖజూశీశ్రీశీ-స్త్రఎ%) చెప్పాలనే డిమాండ్లు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజా వివాదంపై కమల్ హాసన్ స్పందించారు. ఈ విషయంలో క్షమాపణలు చెప్పేందుకు ఆయన నిరాకరించారు. తప్పు చేసి ఉంటేనే క్షమాపణలు చెప్తానని స్పష్టం చేశారు. 'నేను తప్పు చేస్తే క్షమాపణలు చెప్తాను. లేదంటే చెప్పను. ఇది నా శైలి. ఈ విషయంలో ప్రజలు జోక్యం చేసుకోవద్దు' అంటూ చెప్పుకొచ్చారు. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం అని తాను చట్టం, న్యాయాన్ని నమ్ముతానని వ్యాఖ్యానించారు.ఇంతకీ ఏం జరిగిందంటే..?కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్నైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు.'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌లైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి.. కానీ కన్నడ భాషను అవమానిస్తారా?' అని ధ్వజమెత్తారు.

## వినాయక చవితికి 'మాస్ జాతర'




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ఉపశీర్షిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా ఆగస్ట్ 27న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు స్పందన లభిస్తున్నదని,వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులు కలబోసిన పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్‌ఫోర్‌సినిమాస్,దర్శకత్వం: భాను భోగవరపు.

## పూరి సేతుపతి ప్రాజెక్ట్‌లో రాధికా ఆప్టే.. స్పందించిన నటి



టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ ప్రస్తుతం తమిళ నటుడు విజయ్ సేతుపతితో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పూరిసేతుపతి అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. 'పూరి కనెక్ట్స్' బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ నటి టబు ముఖ్య పాత్రలో నటించబోతున్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. అయితే ఇటీవల ఈ ప్రాజెక్ట్‌లో బాలీవుడ్ కథానాయిక రాధికా ఆప్టే నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ వార్తలపై స్పందించింది రాధికా ఆప్టే. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్లు తనకే తెలియదని రాధికా ఆప్టే సరదాగా చెప్పారు. ఇలాంటి ఊహాగానాలు తనకు ఆశ్చర్యం కలిగిస్తాయని, ఈ వార్తల గురించి తనకేమీ తెలియదని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలు చాలా ఫన్నీగా అనిపిస్తాయని వెల్లడించారు.దర్శకుడు పూరి జగన్నాథ్, నటి చార్మి కౌర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో విజయ్ సేతుపతిని ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో చూపించనున్నట్లు పూరి జగన్నాథ్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభమవుతుందని సమాచారం.

## విజయ్ దేవరకొండకు 'కాంతారావు స్మారక పురస్కారం.. స్పందించిన నటుడు



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు."గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను".అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకొచ్చాడు.

## శ్రీకాళహస్తీశ్వరుడిని దర్శించుకున్న సినీ నటుడు శ్రీకాంత్




ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని దర్శించుకున్నారు. వేకువజామున ఆలయానికి చేరుకున్న శ్రీకాంత్ కుటుంబానికి ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ముందుగా వారు ఆలయానికి సమీపంలో ఉన్న రాఘవేంద్ర మఠంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం, శ్రీ సోమస్కంద మూర్తి సమేత జ్ఞాన ప్రసూనాంబికాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.దర్శనం అనంతరం, మృత్యుంజయ స్వామి సన్నిధిలో వేద పండితులు శ్రీకాంత్ కుటుంబానికి వేద ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారులు స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు, ప్రసాదాలను కూడా బహూకరించారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.

## జార్జియాలో 'అఖండ 2'.. షూటింగ్




నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది.బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు.గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## ఓవర్సీస్‌లో తేలిపోయిన 'హరి హర వీర మల్లు' ప్రీ-సేల్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరి హర వీర మల్లు. జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమా జూన్ 12, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి వంటి ఇతర నటీనటులు కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎమ్.ఎమ్. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్‌లు ప్రారంభమయిన విషయం తెలిసిందే. అయితే, తాజా నివేదికల ప్రకారం, ఈ చిత్రం ప్రస్తుతం 94,000 డాలర్ల (సుమారు ?78 లక్షలకు పైగా) ప్రీ-సేల్స్ వసూలు చేసినట్లు తెలుస్తోంది.అయితే, సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, 'హరి హర వీర మల్లు' ప్రస్తుత అడ్వాన్స్ బుకింగ్‌లు పెద్ద స్టార్ హీరోల సినిమాలతో పోలిస్తే కొంత నెమ్మదిగా ఉన్నాయని తెలుస్తోంది. సాధారణంగా, తెలుగు సూపర్ స్టార్ల సినిమాలు ప్రీమియర్లకు 10-12 రోజుల ముందు నుంచే 250 నుండి %వి%500 వరకు ప్రీ-సేల్స్ వసూలు చేస్తాయి'పుష్ప 2', 'కల్కి 2898 ' వంటి భారీ ప్రాజెక్టులతో పోలిస్తే, ఈ సినిమాకు పెద్దగా ప్రీ-రిలీజ్ హైప్ లేకపోవడం దీనికి ఒక కారణం కావచ్చని అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ, విడుదల తేదీ దగ్గర పడే కొద్దీ, ముఖ్యంగా థియేట్రికల్ ట్రైలర్ విడుదలైన తర్వాత బుకింగ్‌లు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉందని చిత్ర పరిశ్రమ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులకు శ్రీకారం



ఉత్తమ చిత్రం 'కల్కి 2898ఏడీ' ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ప్రతిభావంతులైన సినీ కళాకారులను ప్రోత్సహిస్తూ 1964లో నెలకొల్పిన నంది అవార్డుల స్థానంలో ప్రజా కళాకారుడు గద్దర్ పేరిట 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు'లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన విషయం విదితమే. గురువారం హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ కార్యాలయంలో 2024వ సంవత్సరానికి సంబంధించిన ఫిల్మ్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో జ్యూరీ ఛైర్మన్ జయసుధ అవార్డుల వివరాలను వెల్లడించారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు రాగా, వాటిని నిష్పక్షపాతంగా పరిశీలించిన అనంతరం విజేతల పేర్లను ప్రకటించడం జరిగిందని జ్యూరీ ఛైర్మన్ జయసుధ తెలిపారు. 2014 నుంచి 2023 వరకు ప్రకటించాల్సిన ఉత్తమ చిత్రాల వివరాలను త్వరలో వెల్లడిస్తామని దిల్ రాజు పేర్కొన్నారు.తొలిసారిగా ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ అవార్డుల్లో ఉత్తమ నటుడిగా పురస్కారాన్ని గెలుచుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్, మా నిర్మాతలు, పుష్ప టీమ్ మొత్తానికి చెందుతుంది. ఈ పురస్కారాన్ని నా అభిమానులకు అంకితమిస్తున్నా. మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలే నాలో స్ఫూర్తినింపుతున్నాయప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన ప్రతిష్ఠాత్మక పానిండియా చిత్రం 'కల్కి 2898ఏడీ' ప్రథమ ఉత్తమ చిత్రంగా ఎంపిక కాగా, రూరల్ తెలంగాణ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన 'పొట్టేల్' ద్వితీయ ఉత్తమ చిత్రంగా ఎంపికయ్యింది. దుల్కర్ సల్మాన్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటెర్టైన్మెంట్స్ నిర్మించిన 'లక్కీభాస్కర్' తృతీయ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఇక ఉత్తమ నటుడిగా 'పుష్ప 2' చిత్రానికి గాను అల్లు అర్జున్ ఎంపిక కాగా, ఉత్తమ నటి అవార్డును '35 చిన్న కథకాదు' చిత్రానికి గాను నివేదా థామస్ గెలుచుకున్నారు. దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), అనన్య నాగళ్ల (పొట్టేల్), దర్శకులు సుజిత్, సందీప్ (క) ,ప్రశాంత్‌రెడ్డి, రాజేష్ కల్లేపల్లి (రాజు యాదవ్), ఫరియా అబ్దుల్లా ('మత్తు వదలరా 2'లోని 'ర్యాప్' సాంగ్‌కి) స్పెషల్ జ్యూరీ అవార్డులను గెలుచుకున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794